# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
02.09.2025

24 క్యారెట్లు 10,588.00 | కిలో వెండి 1,36,000 | 28 °C | సంపుటి:3 | సంచిక:245

www.vishalabharati.com


## కాళేశ్వరం కమిషన్ల పేరిట కేసీఆర్ పై రాజకీయ కుట్ర



5 లో



## రేవంత్ కొండను తవ్వి ఎలుకను పట్టారా?

### బీసీ బిల్లుపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

- బీజేపీ రాజ్యసభ ఎంపీ డా.లక్ష్మణ్
- కాళేశ్వరం రుజువులు మాయం చేసే కుట్ర
- 22 నెలల తర్వాత రేవంత్‌కు కనువిప్పు
- ముస్లింలను బీసీల్లో ఎలా చేరుస్తారు
- మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏ
- బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో బీసీ బిల్లుపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు బీజేపీ రాజ్యసభ ఎంపీ డా.లక్ష్మణ్. ఇదే సమయంలో కొండను తవ్వి ఎలుకను పట్టిన విధంగా రేవంత్ ప్రభుత్వం

... మిగతా 2 లో



## బావపై కవిత

# కాళేశ్వరం బాంబ్

- రాజకీయం అంతా కాళేశ్వరం చుట్టూనే
- ఈ అంశంపై కవిత సంచలన వ్యాఖ్యలు
- మాజీమంత్రి హరీశ్ రావుపై ఆరోపణలు
- కాళేశ్వరం నిర్మాణం హరీశ్ రావుదే కీలకపాత్ర
- వాళ్ల కక్కుర్తి వల్లే కేసీఆర్‌పై ఆరోపణలు
- కడుపు రగిలిపోతుందంటూ తీవ్ర వ్యాఖ్యలు
- ఎవరో చేసిన అవినీతికి నా తండ్రి చిక్కుల్లో
- హరీష్ రావు, సంతోష్ రావుల మీద చర్యలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర రాజకీయం అంతా కాళేశ్వరం ప్రాజెక్టు నివేదిక చుట్టూనే తిరుగుతుంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐకు కేసు దర్యాప్తును అప్పగించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ అంశంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈసారి ఏకంగా మాజీమంత్రి హరీశ్ రావు, సంతోష్ రావులపై సంచలన ఆరోపణలు చేశారు. కాళేశ్వరం నిర్మాణంలో హరీశ్ రావుదే కీలకపాత్ర అని హరీశ్ రావు ఆరోపించారు.


2 లో



## చంద్రబాబు, మోదీలతో కలిసి రేవంత్ భారీ కుట్ర

- కాళేశ్వరం రాజకీయాంగా కాకరేపుతుంది
- బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్, బీజేపీ
- పార్టీలు పరస్పరం ఆరోపణలు
- నేతల మధ్య మాటల తూటాలు
- సీబీఐ దర్యాప్తుకు తెలంగాణ సర్కార్
- ఎంపీ ఈటల, మంత్రి బండి సంజయ్ రియాక్ట్
- కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు
- బీఆర్ఎస్‌ని బీజేపీకి ఎరగా వేశారన్న ఆరోపణ
- రేవంత్‌ని బీజేపీ ప్రభుత్వం కాపాడుతుంది

2 లో




## కాళేశ్వరం ఆయుధం బీజేపీకిచ్చిన రేవంత్

- రాజకీయాల్లో వ్యూహాత్మక నిర్ణయాలే కీలకం
- సీబీఐ కేంద్రం చేతుల్లో ఉంటుంది
- దర్యాప్తు కూడా కేంద్రంపై ఆధారపడి ఉంది
- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇదే రాజకీయం
- కాళేశ్వరం విచారణ సీబీఐకి అప్పగించిన కాంగ్రెస్
- కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో లక్ష కోట్ల స్కాం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాజకీయాల్లో వ్యూహాత్మక నిర్ణయాలే కీలకం. రాజకీయ ప్రత్యర్థుల్ని కట్టడి చేసేందుకు చేతికి వచ్చే ఆయుధాలను ఎవరూ పక్క పార్టీలకు ఇవ్వరు. అందుకే చాలా కేసుల్లో దమ్ముంటే విచారణ సీబీఐకి ఇవ్వాలన్న డిమాండ్లు వినిపిస్తూ ఉంటాయి. ఎందుకు ఆ కేసులను సీబీఐ తీసుకుని కోల్డ్ స్టోరేజీలో పడేయడానికా అన్న కౌంటర్లు వస్తూంటాయి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకూ ఇదే రాజకీయం జరిగింది. అలాంటి రాజకీయం ప్రారంభం కాక ముందే కాళేశ్వరంపై విచారణను సీబీఐకి అప్పగిస్తూ

మిగతా 2 లో

- రేవంత్ రెడ్డి నిర్ణయంతో రెండు ప్రయోజనాలు
- బీఆర్ఎస్‌ని బీజేపీకి ఎరగా వేశారన్న ఆరోపణ



## ఉగ్రవాదం శాంతికి ముప్పు: ప్రధాని మోడీ

### 25వ శాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్


- చైనాలోని తియాన్‌జిన్ వేదికగా ప్రారంభమైంది
- సమ్మిట్‌లో ప్రధాని నరేంద్రమోడీ పాల్గొన్నారు
- ఉగ్రవాదం శాంతికి ముప్పుగా పరిగణించింది
- పాక్ ప్రధాని వైఖరిని మోడీ తప్పుబట్టారు
- భద్రత, శాంతి, స్థిరత్వం అభివృద్ధికి పునాదులు

మిగతా 2 లో

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఉగ్రవాదం శాంతికి ముప్పుగా పరిణమించింది అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఉగ్రవాద సమస్యలతో భారత్ 4 దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతోంది అని చెప్పుకొచ్చారు. సోమవారం చైనాలోని

## వరుసగా నాలుగేండ్లు చదివితే లోకల్

- తెలంగాణలో స్థానికత రిజర్వేషన్ల అంశం
- సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది
- 9,10,11,12 తరగతులు చదివితేనే రిజర్వేషన్ జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం తీర్పు
- గతంలో ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీం కొట్టివేత
- జీవో నెంబర్ 33ని సుప్రీంకోర్టు సమర్థించింది



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో వరుసగా నాలుగేండ్లు చదివితేనే స్థానికత వర్తిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అది కూడా 9 నుంచి 12వ తరగతి వరకు వరుసగా నాలుగేండ్లు చదివితేనే స్థానికత వర్తిస్తుంది అని దేశ సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే గతేడాది

మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం
02.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన క్యామ మల్లేష్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, పిగిలిపూర్ గ్రామంలో హనుమాన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని బీ ఆర్ ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ ప్రారంభించారు.



# బావపై కవిత కాళేశ్వరం బాంబ్

- రాజకీయం అంతా కాళేశ్వరం చుట్టూనే
- ఈ అంశంపై కవిత సంచలన వ్యాఖ్యలు
- మాజీమంత్రి హరీశ్ రావుపై ఆరోపణలు
- కాళేశ్వరం నిర్మాణం హరీశ్ రావుదే కీలకపాత్ర
- వాళ్ల కక్కుర్తి వల్లే కేసీఆర్‌పై ఆరోపణలు
- కడుపు రగిలిపోతుందంటూ తీవ్ర వ్యాఖ్యలు
- ఎవరో చేసిన అవినీతికి నా తండ్రి చిక్కుల్లో
- హరీష్ రావు, సంతోష్ రావుల మీద చర్యలు





అమెరికా పర్యటన ముగించుకొని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు పలువురు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు, సంతోష్ రావుల వల్ల కేసీఆర్‌కు అవినీతి మరకలు అంటాయని ఆరోపించారు. హరీశ్ రావు, సంతోష్ రావు, మేఘా కృష్ణారెడ్డిల కక్కుర్తి వల్లే కేసీఆర్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారంటూ బాంబు పేల్చారు. కాళేశ్వరం మీద సీబీఐ విచారణ వేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినప్పటి నుంచి తన కడుపు రగిలిపోతుందంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎవరో చేసిన తప్పులకు, అవినీతికి నా తండ్రి కేసీఆర్ చిక్కుల్లో పడ్డారంటూ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.

**కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో హరీశ్ రావు...**

కాళేశ్వరం ప్రాజెక్టులో మాజీమంత్రి హరీశ్ రావు పాత్ర లేదా?అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. వాళ్ల స్వార్థం కోసం అవినీతికి పాల్పడ్డారు...అందుకే రెండవ టర్మ్ లో ఆయన్ను ఇరిగేషన్ మంత్రిగా తప్పించారు అని ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు. హరీష్ రావు, సంతోష్ వల్లనే కేసీఆర్‌కి అవినీతి మరకలు అని ధ్వజమెత్తారు. 'నాపై కుట్రలు చేసిన సహించాను కానీ కేసీఆర్‌పై అవినీతి ఆరోపణలు వస్తుంటే తట్టుకోలేపోతున్నాను. ముమ్మాటికి హరీష్ రావు, సంతోష్ వెనకాల రేవంత్ ఉన్నాడు. అవినీతి అనకొండలపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.'అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు.

**ట్రోల్ చేస్తే తోలు తీస్తా...**

ఎవరో చేసిన తప్పులకు, అవినీతికి నా తండ్రి కేసీఆర్ చిక్కుల్లో పడ్డారు అని ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పుడు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా బీఆర్ఎస్ నేతలు మీడియా ముందుకు వచ్చి చిల్లర కామెంట్స్ చేస్తే సహించేది లేదు అంటూ హెచ్చరంచారు. సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తే తోలు తీస్తా అని ఘాటుగా హెచ్చరించారు. పార్టీకి నష్టం జరుగుతుందనే ఇన్ని రోజులు హరీష్ రావు, సంతోష్ రావుల పేరు బయటకు తీసుకురాలేదని.. ఇప్పుడు కూడా బయటకు చెప్పకపోతే ప్రజలు కేసీఆర్‌ను తప్పుగా అనుకునే అవకాశం ఉంది కాబట్టే చెబుతున్నానని ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.

**పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత...**

కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే మాజీమంత్రి హరీష్ రావు, సంతోష్ రావుల మీద చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కవిత సవాల్ విసిరారు. కేసీఆర్ చేసిన తప్పులు ఏం లేవని.. ఏ ఎంక్వయిరీ వేసినా కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని చెప్పుకొచ్చారు. మరోవైపు తాను ఎవరు ఆడిస్తే ఆడే ఆటబొమ్మను కాను అని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో తనపై హరీశ్ రావు, సంతోష్ రావులు ఇష్టమున్నట్లు రాయిస్తున్నారు అని మండిపడ్డారు. కేసీఆర్‌పై సబీఐ కేసులు పెట్టే స్థాయికి వచ్చాక పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అంటూ ఎమ్మెల్సీ కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# రేవంత్ కొండను తవ్వి ఎలుకను పట్టారా?

- బీసీ బిల్లుపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు
- బీజేపీ రాజ్యసభ ఎంపీ డా.లక్ష్మణ్
- కాళేశ్వరం రుజువులు మాయం చేసే కుట్ర
- 22 నెలల తర్వాత రేవంత్‌కు కనువిప్పు
- ముస్లింలను బీసీల్లో ఎలా చేరుస్తారు
- మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏ
- బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు

**(మొదటి పేజీ తరువాయి)**

వ్యవహరిస్తోందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం రుజువులు మాయం చేసేందుకు పీసీ ఘోష్ కమిషన్ వేశారా? అని ప్రశ్నించారు. విధిలేని పరిస్థితిల్లో సీబీఐకి అప్పగించారు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ.. కొండను తవ్వి ఎలుకను పట్టిన విధంగా రేవంత్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. విధిలేని పరిస్థితిల్లో సీబీఐకి అప్పగించారు. కాళేశ్వరం అవినీతి రుజువులన్నీ సీబీఐకి అప్పగించాలి. 22 నెలల తర్వాత రేవంత్‌కు కనువిప్పు కలిగింది. ఆరు నెలల్లో నిగ్గు తేల్చుతామని అన్నవారు ఎందుకు కాలయాపన చేశారు. కాళేశ్వరం రుజువులు మాయం చేసేందుకు పీసీ ఘోష్ కమిషన్ వేశారా?. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ది లేదు. ముస్లింలను బీసీల్లో ఎలా చేరుస్తారు?. బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ఉంది. నెహ్రూ నుంచి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ నేతలు బీసీలను మోసం చేశారు. కాలయాపన కొరకే ఘోష్ కమిషన్ ఏర్పాటు చేశారు. సీబీఐకి అన్ని ఆధారాలు ఇవ్వాలి. లేదంటే బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుంది. ప్రజలకు ఉన్న అనుమానాలు నివృతి చేయాలి. కాంగ్రెస్ బీసీ బిల్లుపై మొదటి నుంచి ద్వంద్వ వైఖరి పాటిస్తుంది. ఒక్కసారేమో ఆర్డినెన్సు అన్నారు. ఇంకోసారి ఢిల్లీ వెళ్ళి ముఖ్యమంత్రి ధర్నా చేశారు. అసలు న్యాయపరమైన చిక్కులకు మీరు తీసుకున్న చర్యలు ఏంటి?. నెపంతో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుంటే ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారు. బీసీల కొరకు సర్వే చేశారా? ముస్లిం కొరకు సర్వే చేశారా?. బీసీలను మోసం చేయడం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. బిల్లు పెట్టడమే కాదు బిల్లు పాస్ అయ్యేలా సీఎం రేవంత్ పూర్తి బాధ్యత తీసుకోవాలి. బీజేపీ బీసీల 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉంది' అని చెప్పుకొచ్చారు.

# వరుసగా నాలుగేండ్లు చదివితే లోకల్

- తెలంగాణలో స్థానికత రిజర్వేషన్ల అంశం
- సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది
- 9,10,11,12 తరగతులు చదివితేనే రిజర్వేషన్
- జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం తీర్పు

**(మొదటి పేజీ తరువాయి)**

ఇచ్చిన మినహాయింపుతో ప్రయోజనం పొందిన విద్యార్థులను అలాగే కొనసాగించాలని సుప్రీంకోర్టు సూచించింది. ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులకు లోకల్ కోటా రిజర్వేషన్ తీర్పు వర్తించనుంది అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి ధర్మాసనం తీర్పులో స్పష్టం చేసింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన జీవో నంబర్-33ని సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేసింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది.

తెలంగాణలో స్థానికత రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. తెలంగాణ రాష్ట్రంలో వరుసగా 9,10,11,12 తరగతులు చదివితేనే లోకల్ రిజర్వేషన్ వర్తిస్తుంది అని తెలిపింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం తీర్పు వెల్లడించింది. ఈ సందర్భంగా గతంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు కొట్టివేసింది. రాష్ట్రంలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరిగా సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. అలాగే స్థానికతపై తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.33 ప్రకారమే రిజర్వేషన్లు అమలు చేయాలని సూచించింది.

తెలంగాణ రాష్ట్రంలో స్థానికత అంశంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ధర్మాసనం సంచలన తీర్పు వెల్లడించింది. తెలంగాణలో లోకల్ రిజర్వేషన్లు పొందాలంటే కనీసం 9వ తరగతి నుంచి 12 వరకు చదవాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం పెట్టిన నిబంధనను సమర్థిస్తూ నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివితేనే స్థానిక రిజర్వేషన్ వర్తిస్తుందని ఈ మేరకు ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 33ని సుప్రీంకోర్టు సమర్థించింది. స్థానిక రిజర్వేషన్ల అంశంపై ప్రతి రాష్ట్రానికి నిబంధనలను తయారు చేసుకున్న అధికారం ఉందని కోర్టులో తెలంగాణ ప్రభుత్వం వాదించగా...ఈ అంశాన్ని సవాల్ చేసిన విద్యార్థులు పిటిషన్లను సుప్రీంకోర్టు ధర్మాసనం డిస్మిస్ చేసింది. అయితే గత ఏడాది ఇచ్చిన మినహాయింపుతో ప్రయోజనం పొందిన విద్యార్థులను అలాగే కొనసాగించాలని సుప్రీంకోర్టు సూచించింది. ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులకు లోకల్ కోటా రిజర్వేషన్ తీర్పు వర్తించనుంది అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి ధర్మాసనం తీర్పులో స్పష్టం చేసింది.

# ఉగ్రవాదం శాంతికి ముప్పు: ప్రధాని మోడీ

**(మొదటి పేజీ తరువాయి)**

తియాన్‌జిన్ వేదికగా25వ శాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌లో ప్రధాని నరేంద్రమోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగించారు. ఉగ్రవాదం శాంతికి ముప్పుగా పరిగణించింది అని చెప్పుకొచ్చారు. కొన్ని దేశాలు ఉగ్రవాదానికి బహిరంగంగా మద్దతిచ్చాయని ధ్వజమెత్తారు. పాక్ ప్రధాని షెహబాజ్ సమక్షంలోనే ఆ దేశ వైఖరిని ప్రధాని నరేంద్రమోడీ తప్పుబట్టారు. ఎస్‌సీవో సభ్యులుగా భారత్ కీలక భూమిక పోషిస్తోంది అని భారత ప్రధాని నరేంద్రమోడీ చెప్పుకొచ్చారు.

**ఉగ్రవాదం, వేర్పాటువాదం సవాళ్లుగా మారాయి...**

శాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ కోసం భారత్ విజన్, పాలసీ 3 పిల్లర్లపై ఆధారపడి ఉంది అని ప్రధాని నరేంద్రమోడీ తన ప్రసంగంలో తెలియజేశారు. భద్రత, అనుసంధానం, అవకాశాలు 3 పిల్లర్లుగా నిలుస్తాయి అని చెప్పుకొచ్చారు. ఏ దేశానికైనా భద్రత, శాంతి, స్థిరత్వం అనేవి అభివృద్ధికి పునాదులు అని చెప్పుకొచ్చారు. అయితే ఉగ్రవాదం, వేర్పాటువాదం సవాళ్లుగా మారాయని చెప్పుకొచ్చారు. ఇటీవల పహల్గామ్ దాడి ఉగ్రవాదుల పైశాచికత్వాన్ని చాటింది. పహల్గామ్ దాడి వేళ భారత్‌కు మద్దతుగా నిలిచిన దేశాలకు సమ్మిట్ వేదికగా ప్రధాని నరేంద్రమోడీ కృతజ్ఞతలు తెలియజేశారు.

**ఉగ్రవాదంతో ఏ దేశం సురక్షితం కాదు...**

ఉగ్రవాదం, వేర్పాటువాదం, తీవ్రవాదంతో ఏదేశం, ఏ సమాజం, ఏ పౌరుడూ సురక్షితం కాదు అని ప్రధాని నరేంద్రమోడీ అభిప్రాయపడ్డారు. పెనుసవాల్‌గా మారిన ఉగ్రవాదం, తీవ్రవాదంలను అంతమ్నొందించాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదం ఒక దేశ భద్రతకు మాత్రమే సవాలు కాదని, మానవాళి మొత్తానికీ ఉగ్రవాదం ఉమ్మడి సవాల్‌గా ప్రధాని నరేంద్రమోడీ అభిప్రాయపడ్డారు. ఉగ్రవాదంపై పోరులో దేశాలన్నీ ఐక్యంగా నిలవాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. అల్‌ఖైదా, అనుబంధ సంస్థలతో పోరులో భారత్ చొరవ చూపిందని.....ఉగ్రవాదులకు ఆర్థిక సహకారానికి వ్యతిరేకంగా భారత్ గళం



వినిపించిందని గుర్తు చేశారు. ఉగ్రవాద ఆర్థిక సహకారానికి వ్యతిరేక పోరులో మద్దతు ఇచ్చిన పలు దేశాలకు ప్రధాని నరేంద్రమోడీ ధన్యవాదాలు లిపారు.

**ఎస్‌సీవో సభ్య దేశాల మధ్య సమన్వయం అవసరం....**

భారత అభివృద్ధిలో ఎస్‌సీవో దేశాలు భాగస్వామ్యం కావాలని ప్రధాని నరేంద్రమోడీ కోరారు. మనమంతా ఒక్కతాటిపైకి వచ్చి సంస్కరణలు ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. చైనా చేపడుతున్న బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్‌పైనా ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సభ్య దేశాలన్నీ సంయమనంతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది అని అన్నారు. అనుసంధాన ప్రక్రియలో దేశాల సౌరభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలన్నదే తమ విధానమని ప్రధాని నరేంద్రమోడీ చెప్పుకొచ్చారు.

**చైనా, రష్యా అధ్యక్షులతో మోడీ ఆత్మీయ ఆలింగనం...**

అంతకుముందు సమ్మిట్‌కు వచ్చిన ఇతర దేశాల అధినేతలతో ప్రధాని నరేంద్రమోడీ ముచ్చటించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా సదస్సు మూడు దేశాల అధినేతలు షెక్యాండ్ ఇచ్చుకొని, ఆలింగనం చేసుకున్నారు. అదేవిదంగా ప్రధాని మోడీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఆత్మీయంగా పలకించారు. ఆ తర్వాత ముగ్గురు కలిసి సదస్సులో పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు వీడియోలను భారత ప్రధాని నరేంద్ర మోడీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. దాని కింద పుతిన్‌ను కలవడం ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటుందని ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

- కాళేశ్వరం రాజకీయాంగా కాకరేపుతుంది
- బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్, బీజేపీ
- పార్టీలు పరస్పరం ఆరోపణలు
- నేతల మధ్య మాటల తూటాలు
- సీబీఐ దర్యాప్తుకు తెలంగాణ సర్కార్



# చంద్రబాబు, మోదీలతో కలిసి రేవంత్ భారీ కుట్ర

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్ట్ వివాదం రాజకీయాంగా కాకరేపుతుంది. దీనిపై బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్, బీజేపీలా మారిపోయింది. పార్టీలు పరస్పరం ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నాయి. నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ క్రమంలో ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్ట్ పై సీబీఐ దర్యాప్తుకు తెలంగాణ సర్కారు అప్పగించడంపై ఎంపీ ఈటల, కేంద్ర మంత్రి బండి సంజయ్ రియాక్ట్ అయ్యారు.

మరోవైపు దీనిపై మాత్రం బీఆర్ఎస్ రేవంత్ నిర్ణయంను తీవ్రస్థాయిలో ఎండగడుతుంది. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గోదావరి జలాలను మొత్తంగా ఆంధ్రకు తరలించుకునేందుకు బాబు , మోడీలతో కలిసి రేవంత్ కుట్రలు చేస్తున్నారన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థల పై కాంగ్రెస్ అగ్రనాయకత్వంది ఒక తీరు.. ఆ పార్టీ సీఎంది మరొక తీరు అంటూ ఎద్దేవా చేశారు.

రేవంత్ మీద ఈగవాలకుండా బీజేపీ ప్రభుత్వం కాపాడుతుందన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ అడగ్గానే సీబీఐ విచారణకు రేవంత్ ఒప్పుకున్నాడన్నారు. కాళేశ్వరం విచారణ సాకుతో తెలంగాణ అస్తిత్వంపై చంద్రబాబు, మోడీలతో కలిసి రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు మండిపడ్డారు. సీబీఐ విచారణ పేరుతో కేవలం కేసీఆర్, బీఆర్ఎస్ మీదనే దాడి జరగడం లేదన్న కేటీఆర్.. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుతంత్రాలకు ఆ ముగ్గురు తెరతీశారని విమర్శించారు.

తెలంగాణ గొంతుకగా ఉన్న కేసీఆర్, బీఆర్ఎస్ లను లేకుండా చేసి తెలంగాణపై తిరిగి తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. మోడీ, చంద్రబాబు ఎజెండా మేరకు బనకచర్ల ప్రాజెక్టుకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి ఇక్కడి రైతుల నోట్లో మట్టి కొట్టారని కేటీఆర్ మండిపడ్డారు. కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమే అన్న కేటీఆర్, సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలను మోదీ జేబు సంస్థలుగా విమర్శించిన రేవంత్ 48 గంటల్లోనే ఎందుకు మాట మార్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.

ఒక వైపు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అంతా కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తుంటే రేవంత్ మాత్రం మోడీ ప్రాపకం కోసం వాటిని ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి చేదుగా అనిపించిన సీబీఐ, రేవంత్ కు మాత్రం ముద్దొస్తుందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని సిబిఐకి అప్పగించాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కోరగానే సిబిఐకి అప్ప చెప్పడం ఆ రెండు పార్టీల అక్రమ సంబంధానికి సాక్ష్యం అన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, బంగారు తెలంగాణ నిర్మాతగా చరిత్ర సృష్టించిన కేసీఆర్ మీద విష ప్రచారం చేయాలన్న దుర్మార్గ, రాక్షస ఆలోచనతో రేవంత్ ఉన్నాడని కేటీఆర్ విరుచుకుపడ్డారు. గతంలో ఎస్.ఎల్.బీ.సీ టన్నెల్ కుప్పకూలినప్పుడు, సుంకిశాలలో సైడ్ వాల్ కూలితే, వట్టెం పంప్ హౌజ్ కూలిపోయినా, పెద్దవాగు రెండుసార్లు కొట్టుకుపోయినా కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని కేటీఆర్ గుర్తుచేశారు.

అప్పుడు రాని జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ , మేడిగడ్డ రెండు పిల్లర్లు కుంగితే మాత్రం ఆగమేఘాల మీద వచ్చి తలాతోకలోని రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మీద ఈగ కూడా వాలకుండా ప్రధాని మోదీ కాపాడుతున్న సంగతిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. పద్నాలుగేళ్ల ఉద్యమంలో, పదేళ్లు ప్రగతి ప్రస్థానంలో, రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ ఏకైక గొంతుకగా నిలుస్తున్న కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని అణచివేసే కుట్రలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందన్నారు కేటీఆర్.

సీబీఐ కే కాదు, ఏ ఏజెన్సీకి కాళేశ్వరం విచారణ అప్పచెప్పినా బీఆర్ఎస్ పార్టీ భయపడదన్నారు. బీజేపీతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న ఈ కుట్రలను ధైర్యంగా ఎదుర్కొంటామన్నారు. న్యాయస్థానాల పైన తమకు సంపూర్ణ నమ్మకం ఉందన్న కేటీఆర్, అక్కడ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. బెదిరింపులు, కేసులు తమకు కొత్త కాదన్న కేటీఆర్, తెలంగాణ ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలకైనా, ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమే అని స్పష్టం చేశారు.

# కాళేశ్వరం ఆయుధం బీజేపీకిచ్చిన రేవంత్

- రాజకీయాల్లో వ్యూహాత్మక నిర్ణయాలే కీలకం
- సీబీఐ కేంద్రం చేతుల్లో ఉంటుంది

**మొదటి పేజీ తరువాయి)**

సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అసెంబ్లీలోనే నిర్ణయం తీసుకున్నారు.

కాళేశ్వరం ను సీబీఐ టేకప్ చేస్తే బీఆర్ఎస్ బీజేపీ గుప్పిట్లోనే !

సీబీఐ సహా కేంద్ర దర్యాప్తు సంస్థలు బీజేపీ గుప్పిట్లో ఉన్నాయని.. వారు ఏం చెబితే ఆ దర్యాప్తు అవి చేస్తాయనేది కాంగ్రెస్ పార్టీ విధానం. రాహుల్ సహా ఎంతో మంది అలాంటి విమర్శలు చేశారు. అయితే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి అత్యంత తీవ్ర కేసుగా పరిగణిస్తున్న కాళేశ్వరంను సీబీఐకి అప్పగిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశారు. కాళేశ్వరంలో తీవ్రమైన అవినీతి ఉందని లక్ష కోట్ల స్కాం అని చెబుతున్న కాంగ్రెస్ ఇందులో కీలకమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంది. కానీ అ అవకాశాన్ని వదులుకుంది. బీజేపీ గుప్పిట్లో పెట్టేందుకు సిద్ధమయింది.

**బీఆర్ఎస్ ను బీజేపీకి ఎరగా వేసే ప్లానా ?**

రేవంత్ రెడ్డి రాజకీయాలను ఎవరూ తక్కువ అంచనా వేయలేరు. తెలంగాణలో ముఖాముఖి పోటీ ఉంటేనే కాంగ్రెస్ కు మేలు అని ఆయన భావిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి ఎరగా వేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నర్నా. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టులో నేరుగా కేసీఆరే తప్పు చేశారని వచ్చింది. ఇప్పుడు సీబీఐ విచారణ చేస్తే మొదటగా కేసీఆరే ఇబ్బంది పడతారు. తమ చేతికి మట్టి అంటకుండా రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి ఎరగా వేశారన్న అభిప్రాయాన్ని కొంత మంది వ్యక్తం చేస్తున్నారు.

**ఒక్కనిర్ణయానికి రెండు ప్రయోజనాలు !?**

రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం రెండు రకాలుగా ప్రయోజనాలు కల్పించనుంది. కేసీఆర్ ను జైలుకు పంపాలన్నది ఆయన పొలిటికల్ టార్గెట్లలో ఒకటి. కానీ ఆయన నేరుగా చర్యలు తీసుకోలేరు. ఏ కేసులో అరెస్టు చేసిన అది రాజకీయ కక్ష సాధింపుగా ప్రజల్లోకి వెళ్తుంది. అది బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్ కు ప్లస్ అవుతుంది. కాంగ్రెస్ పార్టీకి మైనస్ అవుతుంది.అదే బీజేపీకి చాయిస్ ఇవ్వడం వల్ల .. చర్యలు తీసుకుంటే తనత టార్గెట్ చే అయినట్లుగా అవుతుంది. ఒక వేళ బీజేపీ ఎలాంటి చర్యలు తీసుకోకపోతే.. అది కూడా రేవంత్ రెడ్డికి అడ్వాంటేజ్ అయ్యే అవకాశం ఉంది. ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని..తాము సీబీఐకి ఇచ్చినా పట్టించుకోవడం లేదని.. ఆరోపించవచ్చు. అప్పుడు ఆ రెండు పార్టీలని ఒకే గాటన కట్టి.. తమ రాజకీయ ప్రయోజలను కాపాడుకోవచ్చు. రేవంత్ రెడ్డి బహుముఖ వ్యూహంతోనే ఈ విషయాన్ని సీబీఐకి సిఫారసు చేశారని అర్థమవుతుంది. సీబీఐ విచారణ ప్రారంభమైన తర్వాతే చాలా అంశాలపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
vishalabharathi Telugu Daily
మంగళవారం
02.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# లంబోదరునికి ప్రత్యేక పూజలు

**అడ్డగూడూరు, విశాలభారతి:**
మండల కేంద్రంలోని లక్ష్మీదేవి కాల గ్రామంలో సోమవారం పొన్నాల భాస్కర్ విజయ దంపతులు లంబోదరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనతో పాటు గ్రామ ప్రజలను సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో సంతోషంగా పాడిపంట అన్ని విధాలుగా ప్రజలకు మేలు జరగాలని వేడుకున్నట్లు తెలిపారుఉండాలని లంబోదరని వేడికున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భద్రయ్య, దామెర్ల కోటయ్య, బాసాని చిరంజీవి, దామర్ల యాదమ్మ, దామెర్ల అంజయ్య మధుసూదన్ రావు అయ్యగారు తదితరులు పాల్గొన్నారు.



# ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శించిన మరిపెడ ప్రెస్ క్లబ్

**డోర్నకల్, విశాలభారతి:**
మరిపెడ మండల విజయక్రాంతి రిపోర్టర్ ప్రవీణ్ నాయక్ కుటుంబాన్ని సోమవారం మరిపెడ మండల ప్రెస్ క్లబ్ సభ్యులు మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో పరామర్శించారు. ప్రవీణ్ నాయక్ భార్య శారద నాలుగు రోజుల క్రితం వ్యవసాయ పనుల నిమిత్తం తన సొంత పొలంలో వ్యవసాయం చేస్తున్న క్రమంలో పాముకాటుకు గురై తీవ్ర అనారోగ్యానికి గురై ఏరియా ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా తన కాలికి ఆపరేషన్ చేసి చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మూడు శ్రీ కుమార్ నాయక్ ప్రెస్ క్లబ్ సభ్యులు కలసి బాధితురాలని పరామర్శించారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి మహేందర్, ఉపాధ్యక్షుడు తప్పెట్ల సురేష్, సీనియర్ జర్నలిస్ట్ సిల్వేరు ఉపేందర్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ రేఖ అశోక్ యాదవ్, గండి నాగరాజు, షాన్వాజ్ , బోడ శ్రీను, ఉప్పల రమేష్, అలువల ఉమేష్ చందర్, బాష్పంగు వెంకన్న, బాష్పంగు సోమన్న, షేక్ యాకుబ్ పాషా, ఇస్లావత్ హేమ, మూడు విజయ్, అనంతరం ప్రవీణ్ నాయక్ ధైర్యం చెప్ప ఓదార్చారు.



# భవన నిర్మాణ కార్మిక సంఘం తరఫున ఆర్థికసాయం

**వలిగొండ, విశాలభారతి:**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం దుప్పల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవలే గ్రామానికి చెందిన కాసుల నరసింహ మరణించగా, వారి కుటుంబానికి సంఘం తరఫున 50 కిలోల బియ్యం అందజేశారు. అలాగే, అనారోగ్యంతో మరణించిన మరో కార్మికుడు నారబోయిన ఉప్పలయ్య కుటుంబానికి కూడా 50 కిలోల బియ్యం అందజేస్తూ సంఘం తరఫున తోడ్పాటు అందించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఎర్ర యాదయ్య మాట్లాడుతూ %–% “మా సహచర కార్మికుల కుటుంబాలకు అండగా నిలుస్తాం. ఇలాంటి కష్టసమయంలో వారి పక్కన ఉంటాం” అని తెలిపారు. కార్యక్రమంలో ఎర్ర నరసింహ, కట్ల సామేలు, సన్న శ్రీను, మొగిలి కృష్ణ, మొగిలి మచ్చ గిరి, మొగిలి నాగరాజు, మేడి ముత్తయ్య, మంద ఎల్లయ్య, మోటకొండూరు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ మండపాలను సందర్శించిన ఉప్పల

**ఎల్బీనగర్, విశాలభారతి:**
గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాఘవేంద్ర కాలని,అరుణోదయ కాలనీ,పద్మావతి కాలనీ ,వనస్థలిపురం ప్రశాంత్ నగర్ నాగోల్,జైపూరీ కాలనీ, నాగోల్ హౌసింగ్ బోర్డు కాలనీ, బండ్లగూడలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులతో విఘ్నాలు తొలిగి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆ విఘ్నేశ్వరుడు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలని ప్రార్థిస్తూ%ా% గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంతో జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల సాయి కిరణ్, ఉప్పల సాయి తేజ, లోకేష్, బాబు, రమేశ్ బాబు, చిరంజీవి, సాయి, పాశం జై హింద్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కుంభం శ్రీనివాస్ రెడ్డి

**మునుగోడు, విశాలభారతి:**
మునుగోడులోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం 66 మంది లబ్ది దారులకు రూ. 6,607,656 విలువగల ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి కుంభం శ్రీనివాస్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ ఇంచార్జ్ తాసిల్దార్ నేలపట్ల నరేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి నాగార్జున సైదులు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు వివిధ మండలాల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

**మేడిపల్లి, విశాలభారతి:**
బోడుప్పల్ మల్లయ్య నగర్ కాలనీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ మాజీ వార్డ్ సభ్యులు తోటకూర రవీందర్ పాల్గొని చిన్నారుల భరత నాట్య ప్రదర్శనను తిలకించి, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని.ప్రారంభించారు. చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



# ప్రజా సమస్యలను పరిష్కరించాలి



## బూర్గు కృష్ణారెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**చౌటుప్పల విశాలభారతి:**
మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు అధ్యక్షతన చౌటుప్పల తహసిల్దార్ కార్యాలయం ముందర మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా బూరుగు కృష్ణారెడ్డి విచ్చేసి మాట్లాడుతూ ఎన్నికల ముందు బిజెపి,కాంగ్రెస్ పార్టీలు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఓడ దాటినాక ఓడ మల్లయ్య ఓడదాట గానే బోడ మల్లయ్య అనే విధంగా అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల మీద దృష్టి పెట్టక ఇక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక అధికారుల పాలన,మరియు పాలకుల మొద్దు నిద్ర వల్ల సాగు, త్రాగునీరు, విద్య,వైద్యం, విషపూరితమైన కాలుష్యం,భూ సమస్యలు, రహదారులు, డ్రైనేజీ, సిసి రోడ్లు లాంటి సమస్యలు మరియు పెన్షన్లు,రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, మరుగుదొడ్ల నిర్మాణం, గృహజ్యోతి, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అనేక సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందక ప్రజలు ఇబ్బంది గురవుతున్నారని అన్నారు. అనంతరం చౌటుప్పల తహసిల్దార్ కి సమస్యల వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్ర మంలో జిల్లా కమిటీ సభ్యులు అవ్వరీ రామేశ్వరి, ఆదిమూలం నందీశ్వర్,చింతల సుదర్శన్,తడక మోహన్,బత్తుల దాసు,చీర్క సంజీవరెడ్డి,పొట్ట శ్రీను, భోజ యాదయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సమస్యను తక్షణమే పరిష్కరించాలి

**తిరుమలగిరి, విశాలభారతి:**



అగ్రికల్చర్ అధికారులు ఫెర్టిలైజర్స్ షాప్ యజమానులు వీరంతా కుమ్మక్కై రైతులను ఇబ్బంది పెడుతున్నారు. అగ్రికల్చర్ అధికారులు సరైన సమయానికి యూరియా ఎక్సెంట్ వెయ్యక రైతులకు యూరియా కొరత ఏర్పడింది రైతులు యూరియా కోసం గంటల తరబడి ఎండను సైతం లెక్కచేయకుండా ఆకలైన దూపైన క్యూలో నిలబడి ఇబ్బంది పడుతున్న పట్టించుకునే నాధుడే లేడు గత ప్రభుత్వంలో లేని యూరియా కొరత ఈ ప్రభుత్వంలో ఎందుకు ఏర్పడిందని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు రైతులకు ఇబ్బంది కాకుండా యూరియా ఇవ్వాలని అధికారులకు చెప్పుతుంటే ఇక్కడ పెట్ లేజర్షా యజమాన్యం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతులను ఇబ్బంది పెడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు రైతులకు యూరియా కొరత లేకుండా వివిధ మండలాలలో అదనంగా గులకల ప్యాకెట్ ఇవ్వకుండా యూరియా ఇస్తుంటే తిరుమలగిరిలో మాత్రం యూరియా కొరత చాలా ఉన్నది. ఒకపక్క వర్షాలు కురిసి పత్తి చేనులు నష్టపోయి శ్రీరామ్ సాగర్ నీళ్లు వదలక కొన్ని వందల ఎకరాలు భూమి బీడు భూములుగా మారి పోసిన నార్లు ముదిరిపోయి వేసిన పత్తి షేర్లు నీట మునిగి అనేక విధాల రైతులు నష్టపోతున్న అధికారులు నిమ్మకు నీవెత్తినట్టైనా లేరు. రైతుల సమస్యను పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తామనీ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య పత్రిక ద్వారా ప్రకటనచేశారు.

# యూరియా కోసం రైతుల తిప్పలు



**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలం సింగరాజు పల్లి గ్రామంలో ఉదయం 6 గంటలకే యూరియా కోసం రోడ్డు ఎక్కిన రైతులు. యూరియా అందుబాటులో లేకపోవడం వలన రైతులు తెల్లవారుజామున్నే షాపుల వద్ద క్యూలో పనులను వదులుకొని నిలబడవలసి వస్తుంది. రైతుల పక్షాన ఈ సందర్భంగా సింగరాజుపల్లి గ్రామ కేంద్రంలోని అగ్రోస్ రైతు సేవా యజమాని కాముని నరసింహస్వామి, మహేష్ లు మాట్లాడుతూ, యూరియా తక్కువ సరఫరా వలన యూరియాను రైతులకు అందించే భాగంలో చాలా ఇబ్బందికరంగా మారింది, ఎందుకంటే రైతులకు నందించే పంటలకు సరిపడా యూరియా అవసరాలు తీరక దిగులుతో షాపుల ముందు పడిగాపులు కాస్తూ, అసంతృప్తిగా వెళ్లడం జరుగుతుంది.
మాకు ఈరోజు ఒక్క లారీ 250 బస్తాలు వస్తే దాదాపు 800 మంది రైతులు క్యూ లైన్ లో నిలబడి తోపులాడుకుంటు, అల్లరి చేయడం వలన మాకు వారికి ఇబ్బంది కలగకుండా పోలీసు వారి సహాయ సహకారాలతో, మేము పంపిణీ చేయడం జరిగింది. కానీ ఇప్పటికైనా ప్రభుత్వం యూరియాను అందుబాటులోకి ఎక్కువ శాతంగా అందిస్తే రైతులకు మనమందరం మేలు చేసిన వారమైతామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హర్షించదగ్గ విషయం



**తిరుమలగిరి,విశాలభారతి:**
బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ బండారి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు . ఎన్నో ఏళ్లుగా బీసీలకు విద్య, ఉద్యోగ ,రాజకీయ ,ఆర్థిక అంశాలలో తీవ్ర నష్టం వాటిల్లిందని, వాటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఎక్కువ సంఖ్యలో ఉన్న బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రత్యేక జీవో తేవాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని, గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్ ఆమోదింపజేసి జీవోను చట్టబద్ధత చేయాలని కోరారు. ఈ నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధికి పాటుపడుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మంత్రివర్యులకు అధికార యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**దేవరుప్పుల, విశాలభారతి:**
టిపిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు,పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు,దేవరుప్పుల మండల బిసిసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్ ఆద్వర్యంలో దేవరుప్పుల మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా అసెంబ్లీలో బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించడం చరిత్రాత్మకమని, ఈ బిల్లుల ఆమోదానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రులకు కృతజ్ఞతలు తెలిపి జనాభా వాటా ప్రకారం బిసిలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలన్న



రాహుల్ గాంధీ ఆశయాలన నెరవేర్చే క్రమంలో మంచి పరిణామం జరిగిందని,తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ బిసి రిజర్వేషన్ చెంపపెట్టు అని,బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు బిసి రిజర్వేషన్ కు వ్యతిరేకమని,అసెంబ్లీలో బిసి రిజర్వేషన్ ను ప్రకటిస్తే బిఆర్ఎస్ పార్టీ అడ్డుకుంటుందని,కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో బిసి రిజర్వేషన్ ను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార,మండల ఎస్టీ,మైనారిటీ సెల్ అధ్యక్షులు భూక్యా సజ్జన్,మహ్మద్ గులాం రసూల్,మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న యువజన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం
02.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## చెట్టును ఢీకొన్న ఆటో



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
రాజేంద్రనగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆర్చ్ వద్ద సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. శివరాంపల్లి నుంచి బొగ్గుల లోడుతో వస్తున్న ఆటో డ్రైవర్ కు ఫిట్స్ రావడంతో పక్కనే ఉన్న వృక్షానికి ఢీకొట్టాడు. దీంతో డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. 108 కి సమాచారం ఇచ్చిన స్థానికులు అతడిని తరలించారు.

# అసైన్డ్ పట్టా పాసుపుస్తకాలు ఇవ్వాలని నిరసన ర్యాలీ

- సిపిఎం పార్టీ రంగా రెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయం ముట్టడి నిరసన ర్యాలీ
- జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, అబ్దుల్లాపూర్ మెట్ మండల సీపీఐ పార్టీ కార్యదర్శి ఎర్పుల నర్సింహా




**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
అనాజ్ పూర్ గ్రామంలో ఉన్నటువంటి సీలింగ్ భూములు ఇచ్చిన రైతులకు పట్టా పాస్ పుస్తకాలను జారీ చేయాలని ఇబ్రహీంపట్నం ఆర్డిఓ కార్యాలయం ముట్టడి చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, అబ్దుల్లాపూర్ మెట్ మండల సీపీఐ పార్టీ కార్యదర్శి ఎర్పుల నర్సింహాలు పాల్గొని ఇబ్రహీంపట్నం ఆర్డిఓ కార్యాలయం ను ముట్టడించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పుల నరసింహులు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలో ఉన్నటువంటి సిలింగ్ భూములు అసైన్డ్ పట్టాలు ఇచ్చిన రైతులకు వెంటనే పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున్న గ్రామ ప్రజలతో కలిసి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని, తమకు రావలసిన పట్టా పాస్ బుక్కులను ఈయన యెడల రంగారెడ్డి జిల్లా కార్యాలయాన్ని కూడా అనాజ్ పుర్ గ్రామ రైతుల తో కలిసి ముట్టడించడం ఖాయమని అన్నారు, వెంటనే ఆర్డిఓ అనంతపురం గ్రామ రైతులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ, మండల పార్టీ నాయకులు వర్కాల ముత్యాలు, మేడిపల్లి శ్రీశైలం, గుండె శివకుమార్, సత్యనారాయణ, శీను,బిక్షపతి, శ్రీనివాసు, జి యాదయ్య, హరీష్ అనాజ్ పూర్ గ్రామ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాయకుడు వాకిటి అనంతరెడ్డి



**వలిగొండ, విశాలభారతి:**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని అరూరు గ్రామం సొంత ఊరిగా గర్వించదగిన నాయకుడు డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి. రాజకీయ పదవి కోసం కాకుండా ప్రజల కోసం, సేవ కోసం కృషి చేస్తూ ఆయన ఎల్లప్పుడూ ముందుంటారు. స్వగ్రామంలో విద్య, ఆరోగ్యం, మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేసిన అనంత రెడ్డి, గ్రామస్తుల అవసరాలకు తన సొంత నిధుల నుంచి సహాయం చేయడం అలవాటుగా చేసుకున్నారు. ఇటీవల గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్నేహ యూత్ సభ్యులకు రూ. 5000, అలాగే రజక సంఘం సభ్యులకు రూ. 5000 విరాళం అందజేసి గ్రామస్తుల ప్రశంసలు అందుకున్నారు. ఎవరైనా ఇబ్బందిలో ఉన్నా, బలహీన వర్గాల సమస్యలు ఉన్నా ముందడుగు వేసి పరిష్కరించే ప్రయత్నం చేసే మనస్తత్వం ఆయనది. పదవి, లాభం, ప్రదర్శన అనే ఆలోచనలేమీ లేకుండా నిజమైన ప్రజానాయకుడిగా గ్రామ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించారు.



# గణేష్ పూజలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**సికింద్రాబాద్, విశాలభారతి:**
సీతాఫల్మండి డివిజన్ బిజెపి నాయకుడు అంబాల రాజేశ్వర రావు ఏర్పాటుచేసిన వినాయక మండపంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామసేన ఆధ్వర్యంలో మేడిబావి నందు నెలకొల్పిన గణనాథుని దర్శనం చేసుకున్న కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి , కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి,జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, కనకట్ల హరి, రామ సేన సభ్యులు. అనంతరం చిన్నపిల్లలకు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది.

## ధర్నాకు దిగిన దేవరుప్పుల ఉపాధ్యాయులు



**దేవరుప్పుల, విశాలభారతి:**
సిపిఎస్ ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. సెప్టెంబర్ 1, 2004 తర్వాత అమలు పరుస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలువరచాలని, ఈరోజు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద పిఆర్టియు టీఎస్ సంఘం ఆధ్వర్యంలో చేపట్టే మహా ధర్నా కుమండల కేంద్రం నుండి సుమారుగా 50 మంది ఉపాధ్యాయులు బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమం మండల శాఖ అద్యక్షులు అంబటి అంజయ్య సారథ్యం లో వెళ్లగా ప్రధాన కార్యదర్శి గోలి తిరుపతి రెడ్డి, రాష్ట్ర బాధ్యులు వనంలక్ష్మణ్ రావు, దోసపాటిశ్రీనివాస్, మదన్మోహర్ రెడ్డి, సోమరాజు శోభారాణి, మెతుకురాజు,బైరీ అశోక్,కిరణ్ కుమార్ , రామన్న, సునీత, స్వప్న రామన్న ,రాధికతదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**మునుగోడు, విశాలభారతి:**
మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో జరిగిన నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ 9వ తేదీన మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో జరిగే చేయూత పెన్షన్దారుల సన్నాక సభకు వికలాంగుల ఆత్మ బంధువు వృద్ధుల, వితంతువుల,ఒంటరి మహిళల పెద్దదిక్కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారనీ వృద్ధుల వితంతువులకు 2000 పెన్షన్ 4000 పెంచాలని వికలాంగులకు 4000 నుండి 6000 కు పెంచాలని నరాలుచచ్చుబడి కదలలేనటువంటి వికలాంగులకు 15 వేల పెన్షన్ ఇవ్వాలని కొత్త పెన్షన్ దారులకు పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారని తెలియజేశారు. నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్,విహెచ్పిఎస్ నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామం నుండి చేయూత పింఛన్దారులను వృద్ధులను వితంతువులను వికలాంగులను,గీత కార్మికులను,చేనేత కార్మికులను చైతన్యవంతులను చేసి సెప్టెంబర్ 9వ తారీఖున జరిగే సన్నాహక సభకు అధిక సంఖ్యలో తరలించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మునుగోడు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పందుల అంజయ్య మాదిగ,చండూరు మండల అధ్యక్షుడు ఆకారపు యేసు మాదిగ, మునుగోడు మండల విహెచ్పిఎస్ అధ్యక్షుడు తలారి.సహదేవులు,మునుగోడు మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బ విజయ్ భాస్కర్ మాదిగ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలలో పాల్గొన్న కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హయత్ నగర్ డివిజన్లోని వివిధ కాలనీలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలను దర్శించుకున్న స్థానికహయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, అనంతరం గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఖాది బోర్డు కాలనీ, పరమే శ్వర కాలనీ, ఆర్ టి సి మజ్దూర్ కాలనీ, అంబేద్కర్ నగర్,వెంకటేశ్వరా కాలనీ,సాయి బాబా కాలనీ, పోచమ్మ బస్తీ,పాత వార్డ్ కార్యాలయం వద్ద వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను కార్పొరేటర్ గారు దర్శించడం జరిగింది. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సంఘీ అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి సత్య నారాయణ, నాయకులు శక్తి సింగ్,ఎర్ర శ్రీకాంత్, అరుణ్, బీజేవైఎం మాజీ అధ్యక్షులు ఎర్ర ప్రేమ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు

### పట్టించుకోని మున్సిపల్ రెవెన్యూ అధికారులు

**మేడిపల్లి, విశాలభారతి:**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ లోని సర్వేనెంబర్ 49/2 ప్రభుత్వ భూమి కబ్జా చేశారు. మేడిపల్లి నుంచి చెంగిచెర్ల వెళ్లి ప్రధాన రహదారిపై దాదాపు 800 చదరపు గజాల స్థలాన్ని కబ్జాదారులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. అయినా ఇటు మునిసిపల్ అధికారులు కానీ, అటు రెవెన్యూ అధికారులు కానీ అటువైపు కన్నెత్తి చూడలేదు. తమకేమీ సంబంధం లేదన్నట్లుగా వారు వ్యవహరిస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా షట్టర్ నిర్మించి వ్యాపారాలు కొనసాగిస్తున్న అడ్డుకోవడం లేదు. రెవెన్యూ అధికారులు కూడా తమకేమీ సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారు. ఆక్రమణదారుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి రాత్రికి రాత్రి అక్రమ నిర్మాణం చేపట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుంటున్నారు. అయినా వాటిని కాపాడాల్సిన అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.అధికార పార్టీకి చెందిన రాజకీయ నాయకులు అండదండతో ఈ భూమిని ఆక్రమించి కబ్జాదారులు సొమ్ము చేసుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ లో నిర్వహించిన ప్రజావాణిలో పలువురు ఫిర్యాదు చేశారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.



## నీళ్ల ట్యాంకు కాలనీ ఘనంగా గణపతి ఉత్సవాలు

**కురవి, విశాలభారతి:**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని వినాయక చవితి నవరాత్రులు ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఏడో వార్డు నీల ట్యాంకు ఖమ్మం రోడ్డు సమీపంలో త్రిశూల్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం మండపం దగ్గర అన్నదాన ప్రసాద దాత జర్నలిస్ట్ ఆమెడ నాగరాజు కుటుంబ సభ్యుల సహకారంతో అన్న ప్రసాదం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు భక్తిశ్రద్ధలతో వినాయక స్వామిని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా భక్తులు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మామిడి నవీన్,రచ్చ అనిల్ చేన్నబోయిన రవి చేన్నబోయిన వీరేందర్, పాశం వినోద్, విద్యాసాగర, చేన్నబోయిన చింటూ, చెన్నబోయిన రవీందర్, అల్లి వీరన్న, అప్పాల పునేష్, మామిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**నాచారం, విశాలభారతి:**
మల్లాపూర్ డివిజన్ పరిధిలో మౌలిక కల్పనకు పెద్దపీట చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మణ్ రెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాబా నగర్ కాలనీ , 9.5 లక్షల రూపాయలతో గ్రీన్ హిల్స్ కాలనీలో 13 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజి అభివృద్ధి పనుల శంకుస్థాపన పనులకు స్థానిక కార్పొరేటర్ పన్నాలతో కలిసి దేవేందర్ రెడ్డి తో కలసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, తాగునీటి లైన్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. శల వారీగా డివిజన్ ను అబివృద్ధి చేస్తాం మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కుట్రలకు నిరసనగా కురవిలో ధర్నా

### మాజీ ఎంపీ మాలోత్ కవిత నేతృత్వంలో నిరసన తెలుపనున్న బీఆర్ఎస్ శ్రేణులు

### గ్రామాల నుంచి భారీగా తరలిరానున్న కార్యకర్తలు



**కురవి, విశాలభారతి:**
మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో మంగళవారం భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమం జరగనుంది. కాలేశ్వర ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలు, తప్పుడు ఆరోపణలు ప్రజల మదిలో అయోమయం కలిగిస్తున్నాయని, ప్రాజెక్టు ద్వారా లబ్ధి పొందుతున్న రైతులు, గ్రామీణ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ కుట్రలకు బదులుగా భూగర్భ జలాలు పుష్కలంగా లభించడానికి, సాగునీరు విస్తరించడానికి, పంటలు బంగారు బతుకులు అందుకోవడానికి కృషి చేసిన భారాస ప్రభుత్వ పనులను ప్రజల ముందుకు తీసుకురావడం లక్ష్యంగా ఈ ధర్నా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. ఆమెతో పాటు భారాస జిల్లా అధ్యక్షులు, మండల ప్రధాన నాయకులు పాల్గొననున్నారు. మండలంలోని వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు, వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ధర్నాను ఘనవిజయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలతో కలిసి కాళేశ్వరం ప్రాజెక్టును రక్షించుకోవడమే ఈ ధర్నా ఉద్దేశమని పార్టీ నేతలు స్పష్టం చేశారు.

